తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
13 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# కాంటాలు వేగవంతం చేయాలి

- రైతులకు మౌలిక వసతులు కల్పించాలి
- నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ డేవిడ్
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



**పెద్దవంగర ఏప్రిల్ 12(జనం సాక్షి)** : పెద్దవంగరలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ ఆకస్మికంగా పరిశీలించారు. రైతులకు మౌలిక వసతులు కల్పించాలని కేంద్ర నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం రికార్డులను సక్రమంగా నిర్వహిం చాలని, రైతులు దగ్గర నుంచి నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. రైతులు దలారుల ను నమ్మి మోసపోకూడదని, కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని తీసుకుంటారని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం నళిని , వివో రఘుపతి, మహిళా సంఘ సభ్యులు, రైతులు మధుసూదన్ రెడ్డి, కూతురు అనుదీప్, కన్నె సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్ కుమార్‌కు టిక్కెట్ పట్ల హర్షం



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన సుధీర్ కుమార్, మాదిగ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. ఎల్కతుర్తి మండలం నుండి జెడ్పిటిసిగా గెలుపొంది ప్రస్తుతం హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీ కి విధేయుడుగా, అధినేత తో కలిసిపనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు. సుధీర్ కుమార్ కు ఎంపీ టికెట్ రావడం పట్ల భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద టపాసులు కాల్చి సంబరాలు జరుపుకొని మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మార్పటి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సదానందం,ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, సమ్మక్క సారక్క మాజీ చైర్మన్ మాడుగుల అశోక్, గుడికందుల రాజు,ఏదుల పురం సంపత్, అంబాల చక్రపాణి, గొర్రె సదానందం, కందే చిరంజీవి,మాడుగుల రమేష్ వెల్తూరి ప్రేమ్ రాజ్,అంబాల బక్క రాజు, కొమ్ముల నాగేష్, రమేష్ కొమ్ముల రవీందర్, మాడుగుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడు మృతి

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** : గీత కార్మికుడు తాటి చెట్టు పై నుంచి జారి పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి మండలంలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు కాసగొని బాలాజీ 63 సంవత్సరాలు కొత్తపెల్లి బీసీ కాలనీ గ్రామానికి చెందిన గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కిన తర్వాత దిగే క్రమంలో కాలు జారి కింద పడడంతో త్రీవ గాయాలు పాలయ్యారు చుట్టుపక్కల స్థానికులు వెంటనే 108 కి ఫోన్ చేసి హటహుటిన ఎంజీఎం కు తరలించారు కొద్దిసేపటి క్రితమే చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది మృతుని కి భార్య ఇద్దరు కూతుళ్లు ఇద్దరు కుమారులు కలరు భార్య సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రాజకీయాల్లో విలువలకు తిలోదకాలిచ్చిన పాలక పార్టీలు

- ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** : రాజకీయాల్లో నీతి నిజాయితీ విలువలకు తిలోదకాలు ఇచ్చిన పాలక పార్టీలను తిరస్కరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిక్కచ్చిగా పోరాడుతున్న ఎంసిపిఐ(యు), బిఎల్ఎఫ్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎంసిపిఐ(యు) పోలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు), బిఎల్ఎఫ్ సంయుక్త వరంగల్ పార్లమెంటరీ స్థాయి సమావేశం పార్లమెంట్ కన్వీనర్ నర్రా ప్రతాప్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వల్లెపు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజలకు సేవ చేయడం మరిచి రాజకీయాలను వ్యాపారంగా మార్చివేశారని ఎన్నికల్లో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన వారే ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని గెలిచే ప్రయత్నం చేస్తూ గెలిచాక ఓట్లు వేసిన ప్రజలను దోచుకు తింటూ తరగని ఆస్తులను వెనకేసుకుంటున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు లోనవుతూ జీవిస్తున్నారని ఆకర్షణీయమైన పథకాలతో నోట్లతో ఓటర్లను ప్రభావితం చేస్తూ ప్రజలందరికీ చెందాల్సిన సహజ సంపదను కొద్దిమందికి కట్టబెడుతూ పబ్బం గడుపుకుంటున్నారని అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ లాంటి పార్టీలని ఇలాంటి పాలక పార్టీలకు బుద్ధి చెప్పితే తప్ప ప్రజా సమస్యలకు పరిష్కారం దొరకదని అందుకు ఏకైక ప్రత్యామ్నాయం వామపక్ష సామాజిక శక్తుల ఐక్యతేనని ఈ క్రమంలో నీతిగా నిజాయితీగా విలువల కోసం కట్టుబడ్డ ఏకైక మార్క్సిస్టు పార్టీగా ఎంసిపిఐ(యు) మాత్రమేనని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసిపిఐ (యు) వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తెలంగాణ ఉద్యమకారిణి మాస్ సావిత్రి బరిలో నిలుస్తున్నదని ప్రజలందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాస్ సావిత్రి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి రాష్ట్ర కమిటీ సభ్యులు నీల రవీందర్ గడ్డం నాగార్జున బిఎల్ఎఫ్ జిల్లా నాయకులు వంగల రాగసుధా సుంచు జగదీశ్వర్ ఐతమ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మయ్య**



**నర్సంపేట, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** ఉపాధి హామీ పథకంలో ఎండాకాలం బోనస్ చెల్లించకుండా అలాగే పనిముట్ల చార్జీలు ఇవ్వకుండా పనిచేసే ప్రాంతంలో కూలీలకు సరైన రక్షణ కల్పించకుండా ఉపాధి హామీని రోజురోజుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తూ ఆ పనిని నిర్వీర్యం చేసి గ్రామీణ ప్రాంత కూలీలకు పని లేకుండా చేసే ఒక కుట్రపూరితమైన చర్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఈ చర్యలను గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వ్యవసాయ కార్మికులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటించి పోరాడినప్పుడే ఉపాధి హామీ చట్టం రక్షింపబడుతుందని దీనికోసం కూలీలంతా ఐక్యంగా ముందుకు సాగాలనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సమ్మయ్య పిలుపునిచ్చారు శుక్రవారం నర్సంపేట మండలం ముత్తే జి పేట. రాజుపేట. గ్రామాలను పని చేసే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలను కలుసుకొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ కూలీలు ఉపాధి హామీ పథకం లో పనిముట్ల చార్జీలు ఇవ్వడం లేదని బోనస్ ఇవ్వటం లేదని ప్లే స్లిప్పులు ఇవ్వడం లేదని వారానికిడబ్బులు ఎంత పడ్డాయో కూడా మాకు తెలవకుండా పోయిందని గత సంవత్సరంలో చేసిన పనుల డబ్బులు కూడా ఇప్పటివరకు రావడం లేదని వారికి ఉన్నటువంటి అనేక సమస్యలను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులకు వివరించడం జరిగింది అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులకు పని భద్రత కల్పించడం కోసం తీసుకువచ్చిన గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం రోజురోజుకు పనులను తగ్గిస్తూ గ్రామాలలో ఒకటి రెండు గ్రూపులు మాత్రమే పనిచేస్తూ ప్రతి గ్రామంలో 40 నుండి 50 గ్రూపులు పని లేకుండా ఎదురు చూస్తున్నాయని , చేసినా పనులకు ఫిబ్రవరి 5వ తేదీ ఇప్పటివరకు బిల్లులు కూడా విడుదల చేయకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అదేవిధంగా అధికార యంత్రాంగం ఉపాధి హామీ పనులను గ్రామాలలో విస్తృతపరిచి, వ్యవసాయ కూలీలకు భద్రత కల్పించాలని పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజురోజుకు బడ్జెట్లో కోతల విధిస్తూ పనులను కుదిస్తూ కేటాయించిన ఆ కొద్ది డబ్బులు కాంట్రాక్టర్లకే పరిమితమైపోతున్నాయి తప్ప ప్రజలకు ఉపాధి హామీ పని వల్ల పని దొరకడం లేదని అన్నారు ఉపాధి హామీ పనులు కల్పించకుండా చాలామంది ఉపాధి హామీ కార్డులను ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్డులను తొలగించాయని ఉన్న ఆ కొద్దిగా కార్డులకు కూడా పని కల్పించడం లేదని అలాగే చేసిన పనికి 100 రూపాయల లోపే ఇస్తున్నారని దానికి నేషనల్ ఫోటో మానిటరీ పెట్టేసి ఉదయం సాయంత్రం పనిచేసే కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గతంలో పనిముట్లు ఇచ్చేవారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధి హామీలో ఇప్పటివరకు పనిముట్లు ఇవ్వలేదని 10 సంవత్సరాల కాలంలో గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులను బిజెపి ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. ఉపాధి హామీ పనిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిర్లక్ష్యానికి గురి చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు అనేకమంది వలసలు పోతున్నారని వలసలను నివారించడం కోసం వారి గ్రామంలో వారికే పనులను కల్పించడం కోసం వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రాలను ఈ ప్రభుత్వాలు మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం వారి కూలీల హక్కుల కోసం వారు పని చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నర్సంపేటమండల బాధ్యుడుబస్క మొగిలి, ఎస్కే అన్వర్ రాజు రెడ్డి కీసర కోమల స్వప్న మంజుల రాజమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసిన తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు



**నేరడిగొండ, ఏప్రిల్12(జనంసాక్షి) :** గ్రామ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరు కలిసి కట్టుగా పని చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని తర్నం గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న టీం సభ్యులందరు కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు.తీన్మార్ మల్లన్న టీమ్ సభ్యులు గ్రామ సమస్యలు పరిష్కరించాలని,గ్రామంలో అంబెడ్కర్ స్టాచ్చును ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాధవ్ సానుకూలంగా స్పందించి మీరు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీమ్ మండల కన్వీనర్ జులా సంతోష్ కో కన్వీనర్ చౌలమద్ది రంజిత్ సభ్యులు తెడ్డు రవి ఆడేల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చౌదర్పల్లి సతీష్



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా లింఘాల ఘనపురం మండలం మాణిక్యాపురం గ్రామానికి చెందిన చౌదర్పల్లి సతీష్ నియామకం అయ్యారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడప గడపకు తెలియజేయడంతోపాటు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను ఏకం చేసి తన వంతుగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సతీష్ తెలిపారు.తన నియామకానికి సహకరించిన ఓబిసి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కి,ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు డా.ఆరుట్ల దశమంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర నాయకులు గుజ్జుల నారాయణ,బీజేపీ సీనియర్ నాయకులు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## గుడుంబా పట్టివేత

### ఒకరిపై కేసు నమోదు

**చిట్యాల, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** మండలంలోని నైన్ పాక గ్రామంలో ప్రభుత్వ నిషేధిత మూడు లీటర్ల గుడుంబాను పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు .ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఏఎస్ఐ ఈశ్వరయ్య ,కానిస్టేబుల్స్ విశ్వాసనీయ సమాచార మేరకు గుడుంబా అమ్ముతున్నారన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా గ్రామానికి చెందిన గుర్రం రాజేశ్వరి వద్ద మూడు లీటర్ల గుడుంబా లభ్యం కాగా దానిని సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు.

## దీమ్ ఈద్గాహ్ కమిటీ ఎన్నిక



**సిర్పూర్ టి, ఏప్రిల్13(జనం సాక్షి) :** సిర్పూర్ టి మండల కేంద్రంలోని జామ మస్జిద్ లో జామ మస్జీద్ అధ్యక్షుడు రషీద్ అహ్మద్, ఆధ్వర్యంలో ఖదీమ్ ఈద్గాహ్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా మొయిజ్ అహ్మద్ , వైస్ ప్రెసిడెంట్ ఫహాద్ అహ్మద్,సెక్రటరీ రిజ్వాన్ ఉల్లా ఖాన్, క్యాషిర్ ముఖీద్ ,అస్లం బిన్ అబ్దుల్లాహ్ లను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతు ఈద్గాహ్ కు సంభందించిన అభివృద్ధి పనులు చేస్తామని అందరి సహాయ సహకారాలు ఉండాలని అన్నారు.



# కరీమాబాదులో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** కొండా దంపతుల ఆదేశానుసరం 39వ డివిజన్ అధ్యక్షుడు షేర్ల కిషోర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లుండి అనగా 14వ తేదీన జరిగే మీటింగ్ లో నియోజక వర్గం నుండి బారి చేరికలు గురించి చెర్చించి డివిజన్ నుండి 150 మందిని కాంగ్రెస్ పార్టీ లో చేర్పించడం నిర్ణయం చేసారు. ఈ కార్యక్రమంకి ముఖ్య అతిధి గా గోపాల నవీన్ రాజ్ అన్న హాజరు అయ్యి డివిజన్ ఇంచార్జి డివిజన్ అధ్యక్షునికి పూర్తిగా అప్పగించారు, అదే విధంగా కొత్తగా వచ్చిన నాయకులు , కార్యకర్తలు పాత నాయకులు, కార్యకర్తలు అనే బేధభిప్రాయం లేకుండా సమన్వయంతో కలుపుకొని పార్టీ అభివృద్ధి కి పని చేయాలనీ అధ్యక్షునికి సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి,సీనియర్ నాయకులు కేడలజనార్దన్,సిద్ధం రామన్న, గుడికందుల క్రాంతి, యాకుబ్, మాజీ కార్పొరేటర్లు బాసాని శ్రీనివాస్, మెడిది రజిత మధు, కంచి మనోహర్, డివిజన్ మహిళా అధ్యక్షులు రజిత, ధనలక్ష్మి, కన్నెబోయిన సునీత, సింగారపు సురేష్, బోరిగాం నర్సింగం, పిన్నా మల్లేశం, షేర్ల భరత్, తంగేళ్ల దేవేందర్, పూజారి సత్యనారాయణ, పార్వతి రాజు, పార్వతి కృష్ణం రాజు, ఆకుల నరేష్, భాషకార్ల రజిని, మొయిన్, అమీద్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన పోలీసులు

**మహదేవపూర్ ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా సేకరించి పోలీసులు బాధితుడికి అప్పగించారు. ఎస్ఐ కే ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. రాపల్లి కోట గ్రామానికి చెందిన తడుకల లక్ష్మీ నరసయ్య తమ ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇచ్చారు. సిఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ ని ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి మళ్లీ పోగొట్టుకున్న వ్యక్తికి ఎస్ఐ కె.ప్రసాద్ అందజేయడం జరిగిందని తెలిపారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను గుర్తించడంలో టెక్నాలజీ ఉపయోగించిన వుమెన్ కానిస్టేబుల్ సింధుజను ఎస్ఐ అభినందించారు.



# తాడిచెర్ల గ్రంథాలయానికి మహనీయుల గ్రంధాలు అందజేత



**మల్లూర్, ఏప్రిల్ 12(జనంసాక్షి)**స్వచ్ఛంద సేవలందించడమే అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ నెంబర్ 542 లక్ష్యమని అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బండి రాజయ్య,కాళేశ్వరం జోనల్ ఏవైయు అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ అన్నారు.అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని గ్రంథలాయనికి బహుజన వారియర్స్, రమాబాయి అంబెద్కర్, సావిత్రి బాయి పూలే,మసి మెరుపు, బారత రాజ్యాంగం,ఓబీసీలకు అంబెద్కర్ కంట్రీభూషణ్,మహెూన్నత బారతీయుడు తదితర మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు అందజేశారు.ఈ సందర్బంగా మాట్లాడారు మహనీయుల జీవిత చరిత్ర గ్రంథాలు ఇంటింటా అందజేయడం,పేద విద్యార్థులకు ఆర్థికంగా విద్యను ప్రోత్సహించడం, మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయడం,వారి జయంతి,వర్ధంతి ఉత్సవాలు నిర్వహించడం, పే బ్యాక్ థి సొసైటీ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడమే సొసైటీ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవైయు కాళేశ్వరం జోనల్ ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, ఏడబ్ల్యుఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశారపు సురేందర్, ఏవైయు కార్యదర్శి గుగ్గిళ్ల రాజ్ కుమార్, ఏడబ్ల్యుఎస్ సభ్యుడు రావుల మొగిలి, సొసైటీ సోషల్ మీడియా ఇంఛార్జి బిర్నేని అఖిల్,తాడిచెర్ల గ్రంధాలయం నిర్వాహకులు తమ్మిశెట్టి ప్రభాకర్, పాల్గొన్నారు.

# యువత క్రీడల్లోనూ రాణించాలి

## సిఐ మల్లేష్ యాదవ్



**చిట్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి)** యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వాహక అధ్యక్షులు చింతల మహేందర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ మల్లేష్ యాదవ్ పాల్గొని ఇరు జట్లకు టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ ప్రదర్శించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములు సహజమని క్రీడలతోపాటు తల్లిదండ్రుల ఆశయ మేరకు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నేటితరం విద్యార్థులు యువతరం టెక్నాలజీవైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడల పై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీ యమని, క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందించడంతోపాటు ఆరో గ్యంగా ఉండేందుకు దుహదప డతాయ న్నారు. ప్రపంచంతో పోటీ పడుతూనే ఆరోగ్యాన్ని కాపాడకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. క్రీడ టోర్నీని నిర్వహిస్తున్న సిసిపిఎల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, ,సిసిపిఎల్ ప్రధాన కార్యదర్శి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొత్తపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కమిటీకి ఎన్నికైన కేయూ ఉద్యోగులు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అసోసియేషన్స్ జాక్ పేరుతో నూతనంగా రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేసుకున్నామని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీలో సమావేశం నిర్వహిం చుకున్నామని,ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక సంఘం ఉంటేనె తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చుకోవచ్చని ఏకాభిప్రాయం రావడంతో అన్ని విశ్వ విద్యా లయాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పై కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కాంట్రాక్ట్ బోధనేతర ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలనే ఏకైక డిమాండ్ తో మాత్రమే ముందుకు సాగాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ప్రధాన కార్యద ర్శిగా రాయికంటి సురేష్ కుమార్,ఉపాధ్యక్షులుగా నాగుల శివప్రసాద్,డాక్టర్ శాగంటి శ్రీనివాస్,జాయింట్ సెక్రటరీగా సంగాల రాష్ట్ర కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

## తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసనసభ సభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్




**భైంసా ఏప్రిల్ 12 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణంలోని వేదం తపోవన్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించటువంటి పకృతి వనంలో తల్లిదండ్రుల పాద పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా స్థానిక శాసనసభ సభ్యులు పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ అమ్మతనంలోని కమ్మదనానికి ఎంత ఇచ్చినా రుణం తీర్చుకునే పరిస్థితి ఉండదు. కానీ తల్లుల పాదపూజతో వారి సేవలో తరించి వారిని గౌరవించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువులో పడి యువకుడి మృతి



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** వరంగల్ నగరం లోని రంగసాయిపేటకు చెందిన ఓ యువకుడు చెరువులో పడి మృతి చెందాడు. మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం రంగసాయిపేటకు చెందిన మచ్చ రాజు(23) గురువారం ఉదయం సుమారు 5 గంటల ప్రాంతంలో వాకింగ్ కని వచ్చి మద్దెలకుంట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం డెడ్ బాడీ చెరువు లో తేలడంతో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు .కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో పాటు మృతుని అక్క పెళ్లి విషయంలో కొంత గొడవ జరిగిందని విషయాన్ని ఎస్సై గోవర్ధన్ వివరించారు. ఈ కారణం చేతనే మచ్చ రాజు జీవితం పై విరక్తి చెంది క్షణికావేశంలో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం పోస్టుమార్టంకు తరలించినట్లు చెప్పారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చౌదర్పల్లి సతీష్



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 12 , ( జనం సాక్షి )** :బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా లింఘాల ఘనపురం మండలం మాణిక్యాపురంగ్రామా నికి చెందిన చౌదర్పల్లి సతీష్ నియామకం అయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చౌదర్పల్లి సతీష్ మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గడప గడపకు తెలియజేయడంతో పాటు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలను ఏకంచేసి తనవంతుగా బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన ఓబిసి రాష్ట్ర అధ్య క్షుడు ఆనంద్ గౌడ్, ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్ ,బీజేపీ జనగా మ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా మాజీ జిల్లా అద్యక్షు డు,ప్ర స్తుత రాష్ట్ర నాయకులు గుజ్జుల నారాయణ,బీజేపీ పార్టీ సీనియర్ నాయకులకు, ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బి ఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీలోనికి ఆహ్వానించిన

## ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్, ఏప్రిల్ ,12 (జనం సాక్షి)** నియోజకవర్గంలోని భీమారం మండలం బి ఆర్ఎస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకట స్వామి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని బి ఆర్ఎస్ పార్టీ ఇక కనుమరుగు కావడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణను భారీ మెజార్టీతో ఇదే పట్టుదలతో గెలిపించడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వచేసిన ఇసుక స్వాధీనం



**చిట్యాల ఏప్రిల్ 12 (జనంసాక్షి)** చలివాగు నుంచి అక్ర మంగా నిల్వ చేసి న ఇసుకను రెవెన్యూ అధి ,కారు లు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని నవాబుపేట శివారులో గుర్తు తెలియని వ్య క్తులు ఇటీవల చలివాగు నుండి ఇసుకను నిలువ చేశారు. గ్రామంలో ఇసుక నిలువ చేసిన సమాచారం అందుకున్న రెవె న్యూ ఇన్స్ పెక్టర్ భాస్కర్ల రాజు గ్రామానికి వెళ్లి ఇసుకను స్వాధీనం చేసుకొని, గ్రామపంచాయతీ సిబ్బందికి అప్పగించారు. ఈ దాడులలో రెవెన్యూ సిబ్బంది దేవేందర్ రెడ్డి కారబారు సత్య నారాయణ ఉన్నారు.

## పటేల్ యూత్ గర్జన సభను విజయవంతం చేయాలి

### జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గుమ్ముల అశోక్



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్12,జనంసాక్షి,,** ఆదివారం కరీంనగర్ లో జరిగే పటేల్ యూత్ గర్జన సభ విజయవంతం చేయాలని మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు గుమ్ముల అశోక్ ఒక ప్రకటనలో కోరారు . పటేల్ యూత్ గర్జన సభ లో పలు అంశాలపై చర్చ అనంతరం పటేల్ గెజిట్ కోసంగ్రామస్థాయి నుండి, మండలం, డివిజన్, జిల్లా, ప్రెస్ అప్ గవర్నమెంట్ వరకు గెజిట్ కోసం కావలసిన, పత్రాలు, వాటి పూర్తి వివరాలు కులం కుశంగా చర్చ ఉంటుందన్నారు. ఇకనుండి ప్రతి మున్నూరు కాపు కులస్తులకు పటేల్ పేరు తప్పనిసరిగా గెజిట్ తీసుకొస్తామని, అలాగే వివిధ గ్రామాల నుండి హైదరాబాద్ వరకు వెళ్లి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వేరువేరుగా వెయ్యి మంది తో కూడిన బాలికల హాస్టల్ వసతి గృహం ఏర్పాటు కు తీర్మానం చేయడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లాలోని మున్నూరుకాపు యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## 5 వేల ఆర్థిక సాయం అందించిన వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 12 , ( జనం సాక్షి) :**మండలంలోని తాటకొండ గ్రామంలో 9 వ వార్డులో ఇటీవల కాలంలో దాబత్తుల లచ్చమ్మ (70) మరణించ డం జరిగింది.విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి శుక్రవారంగ్రామానికి చేరుకొని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతురాలి కుటుంబ సభ్యులకు 5 వేలరూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది.ఈకార్యక్రమంలోవైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి తో పాటు నాయకులు అక్కనపల్లి సత్యం, అక్కనపల్లి వెంకటయ్య , యూత్ సభ్యులు కుంభోజు గొరేష్ ,కుటుంబసభ్యులు దాబత్తు ల దాబత్తుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు వర్ధంతి సభను విజవంతం చెయ్యాలి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య



**మల్హర్, ఏప్రిల్ 12(జనంసాక్షి)**శనివారం మండనిలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం, శ్రీపాద రావు వర్ధంతి సభను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య శుక్రవారం ఒక ప్రకటన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ కీ.శే స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు మహిళ నాయకురాల్లు, యూత్ కాంగ్రెస్, దళిత కాంగ్రెస్, ఎఎఎస్‌యుఐ, అన్ని అనుబంధ నాయకులు పాల్గొని చేయవలసిందిగా కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన సంఘటన బాధాకరం

### ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు



**ఖానాపూరం ఏప్రిల్12జనం సాక్షి** మండలంలోని కొత్తూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మొక్కజొన్న పంట కాలిపోవడం బాధాకర మనిఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుఅన్నారు.పంట నష్టపోయిన రైతులను ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావుపరా మర్శిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన ఈ సంఘటన బాధాకరమని ప్రభుత్వం వెంటనే ఎకరాకి సుమారు80 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని నష్టపోయిన రైతులు జాటోత్ బద్రు ఎమ్మ కొమురయ్యను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని స్థానిక ఎంపీపీ డిమాండ్ చేశారు.

## నిర్దేశిత గడువులో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయండి

### బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

### క్షేత్ర స్థాయి లో బయోమైనింగ్ ప్రక్రియ పరిశీలన



**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 12 (జనం సాక్షి)** నిర్దేశిత గడువులో బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాంపూర్ డంపింగ్ యార్డు యందు క్షేత్ర స్థాయి లో పర్యటించి కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను కమీషనర్ పరిశీలించారు.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ జూన్ మాసాంతానికి బయోమైనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, 3 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెసింగ్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు లక్ష 87 వేల మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసేసింగ్ మాత్రమే పూర్తి చేయడం జరిగిందని, ప్రతిరోజు 2 మెట్రిక్ టన్నుల చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళిక బద్ధం గా వ్యవహరిస్తూ గడువులోగా పూర్తి చేయాలని, ప్రతిరోజు పూర్తి చేసిన చెత్త ప్రాసెసింగ్ సంబంధిత సమాచారాన్ని (నివేదికను) అందజేయాలని, బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ ల నుండి చెత్తను సేకరించి డంప్ యార్డ్ కు తరలించే క్రమం లో రోడ్డు పైన చెత్త పడకుండా వుండేలా వాహనాల పైన కవర్లను ఏర్పాటు చేసేలా చూడాలని ముఖ్య ఆరోగ్యాదికారిని ఆదేశించారు. అనంతరం ప్రశాంత్ నగర్ లో 15 ఎం ఎల్ డి సామర్థ్యం తో నిర్వహించబడుతున్న సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) ను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, ట్రీట్మెంట్ పనితీరు విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భం గా అధికారులు కమీషనర్ కు ప్లాంట్ పనితీరును వివరిస్తూ ప్రతి రోజూ 5 ఎం ఎల్ డి మురికి నీటిని శుద్ధికరిస్తున్నట్లు తెలిపారు.కమిషనర్ వెంట ముఖ్య ఆరోగ్య అధికారి డా. రాజేష్, ఎస్ ఇ ప్రవీణ్ చంద్ర, ఈ ఈ లు రాజయ్య, సంజయ్ కుమార్,స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి,సానిటరీ సూపర్వైజర్ పసునూరి భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నమో సంకల్ప యాత్ర

### అజ్మీరా సీతారాం నాయక్ ను భారీ మెజారితో గెలిపించాలి




**మంగపేట ఏప్రిల్ 12(జనంసాక్షి)**పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ నీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరుతూ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో నమో సంకల్ప యాత్ర ను యువ మోర్చ మండలశాఖ అధ్యక్షుడు గుండు రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ మహేందర్,జిల్లా పార్టీ అధ్యక్షులు నాగరాజు,బీజేపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆదేశాల మేరకు సీతారాం నాయక్ గెలుపే ప్రధాన లక్ష్యంగా నరేంద్రమోడీ పాలనలో దేశంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిపేందుకు ఈ నమో సంకల్ప యాత్రను ముందుకువుతీసుకువెళ్తున్నట్లు వెల్లడించాడు.శుక్రవారం మండలంలో తిమ్మంపేట, బుచ్చంపేట, రాజుపేట, బాలన్నగూడెం, చెరుపల్లి తది తర గ్రామాల్లో నమో సంకల్ప యాత్రలో భాగంగా ప్రచారం నిర్వహించినట్టు రాజేష్ తెలిపాడు.బిజెపి పార్టీకి తెలంగాణ నుండి 17 స్థానాలకు 17 స్థానాలు మోడీ కి బహుమతి ఇవ్వాలని కేంద్రంలో బిజెపి ని మూడో సారి అధికారంలో తీసుకురావటానికి పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో చేరికలు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్12 ,జనంసాక్షి,,** నిర్మల్ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.సోన్ మండలం సంగంపేట్ గ్రామ సర్పంచ్ మారి విలాస్ , వార్డ్ సభ్యులు గజ్జల బోజన్నా ,జొర్రిగ లింగయ్య ,లక్ష్మణ్,ముత్యం,100 మంది శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శ్రీహరి రావు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో నిర్మల్ నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎంతో సంతోష ంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, ఎంపీ అభ్యర్థి సృమతి సుగుణ బారి మెజారిటీ తో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేసారు.ఎంపీ అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సోన్ మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్ ,మాదాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సింహరెడ్డి ,గంజల్ మాజీ మొహినోద్దీన్ ,సోన్ మాజీ సర్పంచ్ సముందర్పల్లి సాయన్న ,అంబేకర్ ప్రసాద్ ,రాజేశ్వర్తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వరంగల్ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

## క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్



**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 12 , (జనం సాక్షి ) :**వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చుకోవాలని నాలుగు గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ మాలోతు రమేష్ నాయక్, క్లస్టర్ ఇంచార్జ్, తరిగొప్పుల జడ్పిటిసి వెంకట్ రెడ్డి పద్మజకో రారు.శుక్రవారం పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట, కిష్టాజీగూ డం,పతేపూర్,గార్లగడ్డతండా,4 గ్రామా లక్లస్టర్ ఇంచార్జి మాలోతు రమేష్ నాయక్ ,క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్ రెడ్డి పద్మజ, జగన్ మోహన్ రెడ్డి, రామరాజు,జుమ్లాల్ నాయక్, ఆధ్వర్యంలో పార్లమెంటరీ సన్నహాక సమావేశంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని అన్నారు. మతతత్వ బిజెపి పార్టీకి ఓటు వేయకూడదని ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆనాడు బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు సరిపడా కరెంటు, సాగునీటి సౌకర్యం కల్పించడంతో మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలో రైతులంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పంట పొలాలు ఎండి పోయి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించేలా నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇన్చార్జిలు బత్తిని శ్రీను,భాపు రెడ్డి, మోహన్, నవీన్ నాయక్, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 12 , (జనం సాక్షి) :**చిల్పూరు మండలం కృష్ణాజిగూడెం గ్రామానికి చెందిన పార్ణాండి ఉప్పలయ్య గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం గ్రామానికి చేరుకుని పార్ణాండి ఉప్పలయ్యపార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం మృతుడికుటుంబసభ్యులను పరామర్శించి వారికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

# నేడు సక్రం నాయక్ తండాలో బొడ్రాయి ప్రతిష్ట

## ఘనంగా హొమం, విగ్రహ ఊరేగింపు కార్యక్రమం




**డోర్నకల్/సీరోల్ ఏప్రిల్ 12 (జనం సాక్షి న్యూస్)** మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలంలోని సక్రంనాయక్ తండా గ్రామంలో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని బొడ్రా యి ఆలయ కమిటీ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్టాలో భాగంగా మొదట రెం డు రోజులు హొమం పూజ కార్యక్రమం, గ్రామంలో విగ్రహాలను ఊరేగింపు ఘనంగా నిర్వ హించారు. నేడు శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వర (నాభిశిల బొడ్రాయి), ముత్యాలమ్మ తల్లి, పోతు రాజు, జంట నాగులు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి స్థిరయాత్ర పూర్వగ, ద్వజస్తంభం నేడు ఉదయం 8:34 నిమిషాలకు విగ్రహ ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి భక్త మహాశయులు, గ్రామ ప్రజలు, హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రదాలతో కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము. అనంతరం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును అని వాళ్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,దాతలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మరమ్మతులు కారణంగా నేడు డోర్నకల్ లో విద్యుత్ అంతర్యం

**డోర్నకల్, ఏప్రిల్ 12 (జనం సాక్షి న్యూస్)** డోర్నకల్ లో శనివారం విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు డోర్నకల్ సబ్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ టౌన్, ఉయ్యాలవాడ, బంజారా, అమ్మపాలెం, సీతారాంపురం ,చప్లతండలకు విధ్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విధ్యుత్ వినియోగదారులు గమనించి సహకరించగలరని డోర్నకల్ మండల విద్యుత్ శాఖ ఏఈ కిరణ్ కుమార్ మోతే అన్నారు.

# పార్లమెంటు బూత్ సమ్మేళనంకి తరలిన బిజెపి శ్రేణులు



**పాలకుర్తి ఏప్రిల్ 12 (జనం సాక్షి)** వరంగల్ లో జరిగే పార్ల మెంటు బూత్ అధ్యక్షుల సమ్మేళనంకి పాలకుర్తి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు దుంపల సంపత్ అధ్వర్యంలో భాజపా శ్రేణులు ఆధిక సంఖ్యలో శుక్రవారం తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఎవరిని అడిగినా ప్రతీ వ్యక్తీ చెప్పే మాట ఈ సారి మా ఓటు మోడీకే అని వారు మాత్రమే దేశాన్ని అభివృద్ధి చేయగలుగుతారని అన్నారు. వరంగల్ పార్లమెంటు అభ్యర్థి రమేష్ ను గెలిపించి మోడీకి బహుమతిగా పంపుతామని ,కాంగ్రెస్ పార్టీ అవినీతి, కుంభకోణాల పార్టీ అని, ఆ పార్టీ నేత రాహుల్ కి దేశాన్ని అప్పచెప్పితే పక్క దేశాలకి మన దేశంనీ అమ్మేస్తారని ప్రతీ వ్యక్తీ కి తెలిసిపోయింది న్నారు. పక్క పార్టీల అభ్యర్థులు అవినీతి ఆరోపణలు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్,కదుదుల నిరంజన్ రెడ్డి,పెనుగొండ సోమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

## సీఐ మల్లేష్ యాదవ్



**రేగొండ, ఏప్రిల్ 12(జనం సాక్షి)**శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ప్రజలకు భరోసాను,మనోధైర్యం కలిగించడానికే రేగొండ పట్టణ పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం రేగొండ పరిధిలోని, బస్ స్టాండ్,మీదుగా రేగొండ పురవీధుల్లో ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసులు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించిరు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడాతూ.సంఘ వ్యతిరేక శక్తులను హెచ్చరించడానికి రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు, ప్రజలందరికీ పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ధైర్యాన్ని కల్పించడానికే ఈ ఫ్లాగ్ మార్చ్ అని తెలిపారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ ఎస్ఐ సెకండ్ ఎస్ఐ శ్రీలత,సియర్పిఎఫ్ వీరు పాల్ సింగ్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ములుగు ప్రతినిధి,ఏప్రిల్12(జనం సాక్షి):** -2002- 2004 సంవత్సరంలో ఆర్ టి జూనియర్ కళాశాల లో ఇంట ర్మీడియట్ సిఎస్సి చదివిన విద్యార్థుల 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం రోజున ములుగులోని మహర్షి కళాశాల లో పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెప్పుకున్నప్పుడే భారం తగ్గుతుందని, విలువలతో కూడిన స్నేహం చాలా ముఖ్యం అని పిచ్చి రెడ్డి సూచించారు.విద్యతోపాటు సంస్కారంతో కూడిన చదువు చాలా ముఖ్యమని,సరస్వతీ దేవి ఉన్న చోటనే లక్ష్మీదేవి ఉంటుందని సూచించారు. విద్యార్థులందరూ ఆటపాటలతో తమ పూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులందరికనీ సన్మానించి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు టి.సుధాకర్ ,డీ.జాకబ్,రవి శాస్త్రి,మనోహర్, మరియు విద్యార్థులు శ్రీనివాస్,రాజు, మమత, జ్యోతి, సంతోష్, రాజు,భవాని,రాము లావణ్య, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలకు ధ్రువపత్రాలు తప్పనిసరి సీఐ

**మహదేవపూర్ ఏప్రిల్ 12( జనం సాక్షి )**ప్రభుత్వ నిబంధన మేరకు వాహనాలకు ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని మహవదేపూర్ సిఐ రాజేశ్వరరావు అన్నారు. రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రోజున డిగ్రీ కాలేజీ గ్రౌండ్లో సీఐ ఆధ్వర్యంలో మండల కేంద్రాన్నికి చెందిన టాక్టర్లతోపాటు వ్యాన్లకు రేడియం స్టిక్కర్లు అంటించడం జరిగిందని నెంబర్ ప్లేట్స్ లేని వాహనాలపై చర్యలు తీసుకోబడతాయని టాక్టర్ వ్యాన్ యజమానులు నెంబర్ ప్లేట్లు అంటించాలని సిఐ రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కే ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడియస్ బియ్యాన్ని పట్టివేత



**మహదేవపూర్ ఏప్రిల్ 12 (జనం సాక్షి ).** ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో గ్రావిటీ కేనాలి వద్దవాహనాల తనీఖీలు నిర్వహిస్తున్న క్రమంలో బొలెరో వాహనములో మహారాష్ట్ర సిరివ ంచకు అక్రమంగా తరలిస్తున్న 25 కింటన్ల పిడిఎఫ్ బియ్యాన్ని పట్టుకోని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ తెలిపారు.ఎస్సై వివరాలు మేరకు చెన్నూరు మండల కేంద్రానికి చెందిన రమేష్ ఎల్లక్కపేట గ్రామానికి చెందిన రాజిరెడ్డి వీరిద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా దందాకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ డేవిడ్



**పెద్దవంగర ఏప్రిల్ 12(జనం సాక్షి )** ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మహబూ బాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను పరిశీలించారు. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే రైతులకు ఇబ్బంది కలగకుండా వేగవంతంగా కాంటాలు చేయాలని మంచినీటి సౌకర్యం కల్పించాలి ఎలాంటి లోటుపాటు లేకుండా చూసుకోవాలని సెంటర్ నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం నలిని , వివో రఘుపతి, మహిళా సంఘ సభ్యులు, రైతులు మధుసూదన్ రెడ్డి, కూతురు అనుదీప్, కన్నె సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.